క్లుప్తంగా

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



పోటీలు ప్రారంభిస్తున్న సంతోష్‌రావు

కొల్చారం(నర్సాపూర్): నర్సాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ యువజన నాయకుడు సంతోష్ రావు సౌజన్యంతో శుక్రవారం గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. యువకుల్లో స్నేహభావం పెంపొందించడం, చెడు వ్యసనాలకు దూరంగా క్రీడల వైపు మొగ్గు చూపేలా ఈ టోర్నమెంట్ ప్రారంభించినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంగంపేట పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లేశం, వెంకటేశం గుప్తా, రమేశ్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు



విద్యార్థులను ప్రశంసిస్తున్న ప్రిన్సిపాల్

రామాయంపేట(మెదక్): ఇటీవల నిర్వహించిన క్రీడల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి తెలిపారు. మినిస్టర్ ఆఫ్ యూత్ ఆఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు రామాయంపేటలో క్రీడోత్సవాలు జరిగాయని ఆమె చెప్పారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి బాలాగౌడ్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



బహుమతి అందిస్తున్న గ్రామపెద్దలు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఖాజాపూర్ తండాలో వారం రోజులుగా నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్(సీజన్-4) విజేతగా ఐకాన్‌స్టార్స్(గోపాల్‌నాయక్ టీమ్) నిలిచింది. రన్నర్‌గా వీజే స్టార్స్ (విఠల్‌నాయక్ టీమ్) నిలిచారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.20 వేలు, ట్రోఫీ, రన్నర్‌కు రూ.10 వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లాల్యా నాయక్, మాజీ సర్పంచ్ రామకిష్టయ్య, నరేష్, తారాచంద్, మోతిలాల్, రమేష్, శివ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పాపన్నపేట(మెదక్): సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించేలా కృషి చేయాలని కోరుతూ మాజీ మంత్రి హరీశ్‌రావును శుక్రవారం హైదరాబాద్‌లో బంజార సంఘం నాయకులు కోరారు. ఈసందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో 500 జనాభా కలిగిన తండాలను పంచాయతీలుగా చేశామని, 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. అలాగే సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించడానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బంజార సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూల్‌సింగ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులు మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన



బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద రహదారిపై ఖాళీ బిందెలతో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వారం రోజులుగా బిందెడు నీరు కూడా రావడం లేదన్నారు. ఈ విషయంపై అధికారులకు చెప్పినా.. ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడించనున్నట్లు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

శిబిరంలో దరఖాస్తుల వెల్లువ

నిరాశతో వెనుదిరిగిన పింఛన్ రాని దివ్యాంగులు



శిబిరంలో పాల్గొన్న ఆయా గ్రామాల దివ్యాంగులు

నర్సాపూర్: పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల శిబిరంలో దరఖాస్తులు అధికంగా వచ్చాయి. శుక్రవారం మహిళా శిశు దివ్యాంగులు, వయో వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆలీంకో సంస్థలు సంయుక్తంగా రైతు వేదికలో దివ్యాంగులకు ఉచిత బ్యాటరీ ట్రైసైకిళ్లు పంపిణీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరించడంతో పాటు కృత్రిమ అవయవాలు అవసరమైన వారి కొలతలు తీసుకునే నిమిత్తం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో నర్సాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నర్సాపూర్, శివ్వంపేట, కౌడిపల్లి, చిలిపిచెడ్, తూప్రాన్, మనోహరబాద్ మండలాలతో పాటు మెదక్ ప్రాజెక్టులోని కొల్చారం మండలాల దివ్యాంగులు హాజరయ్యారు. శిబిరంలో బ్యాటరీ ట్రైసైకిలు అవసరం ఉన్న దివ్యాంగులను గుర్తించారు. కాగా కృత్రిమ అవయవాలు అవసరమైన వారిని గుర్తించి వారికి కావాల్సిన అవయవం సైజ్‌లు ఆలీంకో సంస్థకు చెందిన వైద్యులు సేకరించడంతో పాటు వినికిడి పరికరాలు కావాల్సిన వ్యక్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. శిబిరంలో జిల్లా సంక్షేమ అధికారిణి హైమావతి, సీడీపీఓ హేమభార్గవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పలువురు అంగన్‌వాడీ టీచర్లు దివ్యాంగులకు కావాల్సిన సేవలందించారు. వైద్య శాఖ సిబ్బంది వారికి మందులు అందచేశారు.

పింఛను కోసం వచ్చి..

శిబిరానికి పలువురు దివ్యాంగులు పింఛను కోసం దరఖాస్తు చేసేందుకు వచ్చి నిరాశతో వెనుదిరిగారు. శిబిరంలో బ్యాటరీ ట్రైసైకిళ్లు, కృత్రిమ అవయవాలు ఇవ్వడానికి దరఖాస్తులు స్వీకరిస్తామని అధికారులు చెప్పడంతో, పింఛను రాని దివ్యాంగులు నిరుత్సాహంగా వెళ్లిపోయారు. పింఛన్ రాక అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ తమను ఆదుకోవాలని జిల్లా అధికారులను కోరారు.

నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల శిబిరానికి మంచి స్పందన లభించింది. శిబిరంలో కృత్రిమ అవయవాలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు కావాలని 180మంది దరఖాస్తులు అందజేశారని జిల్లా సంక్షేమ అధికారి హైమావతి వివరించారు.

కాళ్లు లేవు.. పింఛన్ వస్తలేదు



మూడేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు పోయాయి. అప్పటి నుంచి దివ్యాంగుల పింఛన్ కోసం అధికారులు నిర్వహించిన శిబిరాలకు వెళ్లి పలుమార్లు దరఖాస్తు చేసినా.. ఇంత వరకు పింఛన్ మంజూరు కాలేదు. కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉంది. నాకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, పింఛను మంజూరు చేసి ఆదుకోవాలి.

–పరశురాంలు, నాగులపల్లి గ్రామం, తూప్రాన్ మండలం

చేయి లేదు.. ప్రభుత్వం ఆదుకోవాలి



రెండేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడి చేయి భుజం వరకు పోయింది. నాకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని పలుమార్లు అధికారులకు దరఖాస్తులు ఇచ్చినా.. ప్రయోజనం లేదు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న. ప్రభుత్వం ఆదుకోవాలి.

– మదన్‌లాల్, తిమ్మాపూర్ తండా, కౌడిపల్లి మండలం

హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్యే

నర్సాపూర్: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్‌కు చెందిన తాజా మాజీ పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్‌గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నయిమోద్దీన్‌తో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు కలిశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మున్సిపల్ తాజా మాజీ ప్రతినిధులను సన్మానించి, అభినందించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నర్సాపూర్ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే సునీతారెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.

హరీశ్‌రావుకు ఆహ్వానం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలకు రావాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును శుక్రవారం ఎమ్మెల్యే సునీతారెడ్డితో కలిసి గౌడసంఘం నాయకులు ఆహ్వానించారు. ఈనెల 1 నుంచి 4 వరకు విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు జరుగుతాయని కార్యక్రమానికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రామాగౌడ్, మాజీ ఎంపీటీసీలు శంకర్‌గౌడ్, కిషోర్‌గౌడ్, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి

శివ్వంపేట(నర్సాపూర్): విద్యార్థులు చదువులో పోటీతత్వం అలవర్చుకోవాలని ఎంఈఓ బుచ్చనాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భౌతికశాస్త్రం ప్రతిభ పోటీలు నిర్వహించగా, ఆన్‌లైన్ ప్రశ్న పత్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఉన్నత చదువులతోనే సమాజంలో గుర్తింపు ఉందని, విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని అందుకు అనుగుణంగా ముందుకెళ్లాలన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మండలంలోని 11 పాఠశాలల విద్యార్థు పోటీల్లో పాల్గొనగా.. మొదటి స్థానం శ్రీవేణు(దొంతి), రెండో స్థానం స్రవంతి(దొంతి), మూడోస్థానం హర్షవర్ధన్‌రెడ్డి(గోమారం) నిలిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దయానంద్‌రెడ్డి, శ్రీనివాస్, సురేందర్ ఉన్నారు.

సామూహిక కుంకుమార్చన



నర్సాపూర్ శివాలయంలో సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు



కొల్చారం(నర్సాపూర్): రంగంపేట హనుమాన్ మందిర్‌లో ఆర్యవైశ్య సంఘం సభ్యులు

నర్సాపూర్: వాసవి కన్యకాపరమేశ్వరీ మాత ఆత్మార్పణ దినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శివాలయంలో పూజలు చేశారు. అమ్మవారి ఎదుట ఆర్యవైశ్య సంఘం మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఇలవేల్పు కన్యకాపరమేశ్వరీ

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో మండల ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి కన్యకాపరమేశ్వరీ అని పలువురు సంఘం నాయకులు అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మి, మండల మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన, చకిలం విశాల, తదితరులున్నారు.



పెద్దశంకరంపేటలో..

రంగంపేట హనుమాన్ మందిర్‌లో..

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట హనుమాన్ మందిర్‌లో గ్రామ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహా మంగళ హారతి, కుంకుమార్చన చేశారు. లోక కల్యాణార్థం వాసవిమాత ఆత్మార్పణ చేసుకుందని ఆర్యవైశ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు రమేశ్ గుప్తా, సంతోష్ గుప్తా, వెంకటేశం, కృష్ణ, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

భౌతికశాస్త్రంపై టాలెంట్ టెస్టులు

నర్సాపూర్ రూరల్: ఎఫ్‌పీఎస్‌టీ (ఫోరం ఫర్ సైన్స్ తెలంగాణ) వంటి టాలెంట్ టెస్టులు విద్యార్థులకు ఉపయోగపడతాయని ఎంఈఓ తారాసింగ్ అన్నారు. శుక్రవారం (ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ తెలంగాణ) ఆధ్వర్యంలో నర్సాపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎఫ్‌పీఎస్‌టీ టాలెంట్ టెస్ట్ భౌతికశాస్త్రంపై నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు సైన్స్, గణితం ఇతర సబ్జెక్టుల్లో నిర్వహించే టాలెంట్ టెస్టులు ప్రతిభ వెలికి తీసేందుకు ఉపయోగపడతాయన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని కాగజ్ మద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన మైత్రి ప్రథమ స్థానం, నర్సాపూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన భార్గవి రెండో స్థానం, నర్సాపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన సాయికిషోర్ మూడో స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ, అధ్యాపక బృందం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వీరేశం, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, సుజాత, అనిల్‌కుమార్, శ్రీ జ్యోతి, నజీర్, షరీఫ్, రమేశ్‌రాజు, పండరి, జగదాంబ, రామస్వామి, శంషాద్ బేగం, శ్రీనివాస్, కీరు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

గద్దర్ జయంతి వేడుకలు

తూప్రాన్: ప్రజాగాయకుడు గద్దర్ జయంతి వేడుకలను అంబేడ్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణ, మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్, శ్రీనివాస్, అనిల్, ప్రవీణ్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు నర్సింగ్‌రావు, బాలరాజ్, సాయి సమీర్, బాలు, నవీన్, పోచేందర్, సత్యనారాయణ, ప్రతాప్, దొంతి రాజు, మన్నే రవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్‌ను సన్మానిస్తున్న కేటీఆర్

రామాయంపేట(మెదక్): మున్సిపల్ మాజీ చైర్మన్ జితేందర్‌గౌడ్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించారు. ఈ ఐదేళ్ల కాలంలో ప్రజా సంక్షేమానికి కృషి చేసినందుకు ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మరెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

రైతు భరోసాకు 150 దరఖాస్తులు

శివ్వంపేట(నర్సాపూర్): కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకున్నారు. జనవరి 26 నుంచి 31 వరకు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడంతో, మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేసిన క్యాంపులో దరఖాస్తు చేసుకున్నారు. 5 రోజుల్లో 150 మంది రైతు భరోసా కోసం దరఖాస్తులు వచ్చాయని మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. వచ్చిన దరఖాస్తులన్నింటిని ఆన్‌లైన్ చేసినట్లు చెప్పారు.

బాలల హక్కులపై అవగాహన

మెదక్ మున్సిపాలిటీ: ప్లాన్ ఇండియా ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని మాయ గార్డెన్స్‌లో సోషల్ అండ్ బిహేవియరల్ చేంజ్ కమ్యూనికేషన్ పేరుతో మూడు రోజులుగా వివిధ అంశాలపై విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం విద్యార్థులకు వారి హక్కులు, సమాజంలో పిల్లలు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు పలు రకాల వస్తువులు తయారు చేయించారు. అలాగే బాలల హక్కులు, బాల్య వివాహాలు, బాల కార్మికుల వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారిణి కరుణశీల, ప్లాన్ ఇండియా కోఆర్డినేటర్ రాహుల్, ప్రాజెక్టు ఆఫీసర్లు సుజాత రాజ్, వెంకటేశ్వర్లు సోషల్ వర్కర్స్ భార్గవి, మంజుల పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



హవేళిఘణాపూర్(మెదక్): ఉపాధ్యాయులతో విద్యార్థులు

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని కూచన్‌పల్లి జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులు శుక్రవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. హెచ్‌ఎంగా అదీప్, డీఈవోగా శరత్, ఎంఈవోగా హారికతో పాటు ఆయా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పర్యవేక్షించి ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



రంగంపేటలో ఉన్నత పాఠశాలలో ..

రంగంపేట ఉన్నత పాఠశాలలో..

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. కలెక్టర్‌గా సాయి నిత్య, డిప్యూటీ కలెక్టర్‌గా సుజల, జాయింట్ కలెక్టర్‌గా బాలయ్య, అడిషనల్ కలెక్టర్‌గా హరిచరణ్, డీఈఓగా హర్షిత, డీఎస్‌ఓగా ప్రణీత, డిప్యూటీ డీఈఓగా అరవింద్ గౌడ్, ఎంఈఓగా అంకిత, హెచ్‌ఎంగా మణికంఠ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, శ్రీనివాస్, శ్రీనివాస్, మల్లేశం, శ్రీలత, వసంత, విజయనిర్మల, అలవేణి, గిరిజ, ప్రభాకర్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ భవిష్యత్ వైపు పయనించాలి

మెదక్ టౌన్ సీఐ నాగరాజు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ హుస్సేన్

మెదక్ కలెక్టరేట్: విద్యార్థులు ఆకర్షణలకు గురికావొద్దని, ఉత్తమ భవిష్యత్ వైపు పయనించాలని మెదక్ టౌన్ సీఐ నాగరాజు సూచించారు. శుక్రవారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్) ప్రాంగణంలో లీస్ కళాబృందం, కళాశాల జాతీయ సేవా పథకం సంయుక్తంగా మేలు కొలుపు అనే అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్‌టౌన్ సీఐ నాగరాజు మాట్లాడుతూ.. యవ్వనం దశలో వచ్చే లింగాకర్షణకు గురై, బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని హెచ్చరించారు. నిత్యం స్టేషన్‌కు వచ్చే కేసుల్లో అధికంగా విద్యార్థులు ఉంటున్నట్లు తెలిపారు. వాటి నుంచి ఎలా రక్షించుకోవాలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్, ఆర్ట్స్ కళాశాల ఇన్‌చార్జి గణపతి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, రాజాగౌడ్, జ్ఞానానందం, నాగరాజు, దేవదాస్, పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువుల వ్యాధులు నివారించండి

పాపన్నపేట(మెదక్): పాడి పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని పాపన్నపేట, కొడుపాకల వెటర్నరి డాక్టర్లు సౌమ్య, ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం వారు మండలంలోని లక్ష్మీనగర్‌లో జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. 21 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 23 దూడలకు నట్టల నివారణ మందులు, 11 పశువులకు సాధారణ వ్యాధి చికిత్సలు నిర్వహించారు. అధిక పాల ఉత్పత్తి సాధించిన రైతులకు ప్రోత్సహకంగా పాల బకెట్లు, కాల్షియం టానిక్‌లు, మినరల్ మిక్చర్‌లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ.. పశువుల ఎద లక్షణాలు గుర్తించి, చూడి కట్టేలా తీసుకోవాలని సూచించారు. గోపాల మిత్రల ద్వారా ఎద సూది ఇప్పించాలని, తద్వారా మేలు జాతి దూడలు జన్మిస్తాయని చెప్పారు. నూతన సాంకేతికను వినియోగించుకోవడం వల్ల తక్కువ ఖర్చుతో 90 శాతం మేలు జాతి దూడలు జన్మిస్తాయన్నారు. కృత్రిమ గర్భదాన చేసినప్పటికీ చూలు కట్టకపోతే, వాటా ధనం రూ.500 తిరిగి రైతు అకౌంట్లో జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో రైతులు, వెటర్నరి ఆఫీసర్ సతీష్‌కుమార్, సలావుద్దీన్, శివాజీ, సురేశ్, గోపాల మిత్ర సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, శరొద్దీన్, బాలరాజ్, అడివప్ప తదితరులు పాల్గొన్నారు.



టానిక్‌లు అందజేస్తున్న వైద్యులు

సంక్షిప్త వార్తలు

◆ **సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత**

నర్సాపూర్: పట్టణంతో పాటు ఇతర మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

◆ **సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి**

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం భౌతిక, రసాయన శాస్త్రంపై విద్యార్థులకు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ బహుమతులను వెల్దుర్తి ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీచరణ్‌గౌడ్, చంద్రవర్ధన్‌గౌడ్, తృతీయ బహుమతిని కుకునూర్ ఉన్నత పాఠశాలకు చెందిన కార్తీక్ సాధించారు. విజేతలకు ఎంఈఓ యాదగిరి చేతులమీదుగా మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ యాదగిరి మాట్లాడుతూ.. విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **వైభవంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన**

పెద్దశంకరంపేట(మెదక్): పట్టణంలోని ప్రియాంక కాలనీలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. శుక్రవారం అమ్మవారికి విగ్రహ ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు కాలనీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

◆ **సమస్యలు పరిష్కరించాలి**

పెద్ద శంకరంపేట(మెదక్): మాదిగల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో లక్ష డప్పుల మంద కృష్ణ మాదిగకు మద్దతుగా మాదిగ జెఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం 100 డప్పుల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 7వ తేదీన జరిగే లక్ష డప్పుల ప్రదర్శనకు మండలం తరుపున సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య, మండలాధ్యక్షుడు సాయిలు, సంగయ్య, మాణిక్యం, తుకారాం, నాగరాజు, సురేష్, పాండు, నరేష్, బేతయ్య, కిష్టయ్య, జుకల్ దావీదు, సాయిలు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఐకేపీ మహిళలు



కౌడిపల్లి(నర్సాపూర్): నా మొక్క.. నా బాధ్యత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఐకేపీ డ్వాక్రా మహిళా సంఘం సభ్యులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఐకేపీ సీసీ రమేశ్ మాట్లాడుతూ.. డీఆర్‌డీఓ ఆదేశాలతో గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో 40 మొక్కలు నాటినట్లు చెప్పారు. నాటిన మొక్కలను విద్యార్థులు, ఉపాధ్యాయులు సహకారంతో సంరక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సాజిద్‌అలి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, మదర్ థెరిస్సా గ్రామసంఘం అధ్యక్షురాలు పూర్ణిమ, వీఓఏ ఏసు, డ్వాక్రా మహిళలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **నివాళి**

మెదక్ కలెక్టరేట్: సీపీఎం పార్టీ జిల్లా సభ్యుడు కామ్రేడ్ రామరాజు జైస్వాల్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం జైస్వాల్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నర్సమ్మ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం, బసవరాజు, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, నాయకులు లచ్చగౌడ్, రాణి, సత్యం, శ్రీశైలం పాల్గొన్నారు.

◆ **ఘనంగా మైల బోనం**

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్పస్వామి జాతర మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందుల్లో భాగంగా శుక్రవారం మైల బోనాలను వీర గంధాల వేషాధారణలతో నృత్యాలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. అనంతరం బీరప్పస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాన్ని సమర్పించారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం పరిశీలన

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని జెడ్పీపాఠశాలలో ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ మన్నన్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఉన్న వసతుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దీప్లారాథోడ్ తదితరులు ఉన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి,
జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. లక్ష్మణ్
9502735264